05-01-2021 ఉదయము : మురళి ఓంశాంతి "బాప్‌దాదా" మధువనము

" మధురమైన పిల్లలూ - - మీ నోటి ద్వారా ఎప్పుడూ హే ఈశ్వరా, ఓ బాబా! అను పదాలు వెలువడరాదు. ఎందుకంటే ఇవన్నీ భక్తిమార్గములోని అలవాట్లు "

ప్రశ్న :- పిల్లలైన మీరు శ్వేత వస్త్రములనే ఎందుకు ఇష్టపడ్తారు? ఇది ఏ విషయానికి గుర్తు?

జవాబు :- ఇప్పుడు మీరు ఈ పాత ప్రపంచములో జీవించి ఉండి కూడా మరణించారు కనుక మీకు శ్వేత వస్త్రములంటే ఇష్టము. ఈ తెల్ల డ్రస్సు మృత్యువును సూచిస్తుంది. ఎప్పుడైనా ఎవరైనా మరణిస్తే వారి పైన కూడా శ్వేత వస్త్రాలనే కప్పుతారు. పిల్లలైన మీరిప్పుడు మరజీవగా అయ్యారు.

ఓంశాంతి. ఆత్మిక తండ్రి కూర్చుని పిల్లలకు అర్థము చేయిస్తున్నారు. ఆత్మిక అను పదము చెప్పకుండా కేవలం తండ్రి అన్నా కరెక్టే. తండ్రి కూర్చుని పిల్లలకు అర్థము చేయిస్తున్నారు. అందరూ తమను తాము సోదరులమనే చెప్తారు. కనుక తండ్రి కూర్చుని పిల్లలకు అర్థము చేయిస్తున్నారు. అందరికీ అర్థం చేయించరు. అందరూ తమను తాము సోదరులమనే చెప్తారు. గీతలో భగవానువాచ అని వ్రాయబడి ఉంది. ఇప్పుడు భగవానువాచ ఎవరి పట్ల? అందరూ భగవంతునికి పిల్లలే. వారు తండ్రి కనుక భగవంతుని పిల్లలందరూ పరస్పరములో సోదరులు. ఈ విషయము భగవంతుడే అర్థము చేయించి ఉంటారు. రాజయోగము నేర్పించి ఉంటారు. ఇప్పుడు మీ బుద్ధి తాళము తెరవబడింది. ప్రపంచములో ఇంకెవ్వరికి కూడా ఇటువంటి ఆలోచనలు రావు. ఎవరెవరికి సందేశము లభిస్తూ ఉంటుందో వారు స్కూలుకు వచ్చి చదువుకుంటూ ఉంటారు. ప్రదర్శినిలో చూసినామని, సెంటరుకు వెళ్ళి ఎక్కువగా వింటామని భావిస్తారు. మొట్టమొదటి ముఖ్యమైన విషయము - జ్ఞానసాగరుడు, పతితపావనుడు, గీతా జ్ఞానదాత శివభగవానువాచ అని తెలియాలి. మొట్టమొదట వీరికి నేర్పించేవారు లేక అర్థము చేయించేవారు ఎవరో తెలియాలి. ఆ పరమాత్మ జ్ఞాన సాగరులు, నిరాకారులు. వారు సత్యము(ట్రూత్), కనుక వారు సత్యమునే తెలియజేస్తారు. ఇది అర్థము చేసుకుంటే ఎటువంటి ప్రశ్నలు ఉత్పన్నమవ్వవు. మాకు పరమపిత పరమాత్మ బ్రహ్మ ద్వారా రాజయోగాన్ని నేర్పిస్తున్నారని మొట్టమొదట అర్థం చేయించాలి. ఇది రాజ్య పదవి. వీరు అందరి తండ్రి అని, ఆ పారలౌకిక తండ్రి కూర్చుని అర్థం చేయిస్తున్నారని, అందరికంటే పెద్ద అథారిటీ వారేనని నిశ్చయమైతే ఇతర ఏ ప్రశ్నలు ఉత్పన్నమవ్వవు. వారు పతితపావనులు, వారు తప్పకుండా తమ సమయములోనే వస్తారు. ఇది అదే మహాభారత యుద్ధము అని మీరు కూడా చూస్తారు. వినాశనము తర్వాత మళ్ళీ నిర్వికారి ప్రపంచము స్థాపనవుతుంది.

ఇది వికారి ప్రపంచము. భారతదేశము నిర్వికారంగా ఉండేదని మనుష్యులకు తెలియదు . బుద్ధి కొద్దిగా కూడా పని చేయదు. గాడ్రేజ్ తాళము వేయబడి ఉంది. దాని తాళము చెవి ఒక్క తండ్రి వద్ద మాత్రమే ఉంది. అందుకే వారిని జ్ఞానదాత, దివ్యచక్షు విధాత అని అంటారు. జ్ఞాన మూడవ నేత్రాన్ని ఇస్తారు. మిమ్ములను చదివించేవారు ఎవరో ఎవ్వరికీ తెలియదు. దాదా అని భావించి విమర్శిస్తూ ఉంటారు. ఏదో ఒకటి అంటూ ఉంటారు. కనుక మొట్టమొదట ఈ విషయాన్ని అర్థం చేయించండి. ఇందులో శివభగవానువాచ అని వ్రాయబడి కూడా ఉంది. వారు సత్యము.

నేను పతితపావనుడైన శివుడనని, ఈ సాలిగ్రామాలను చదివించేందుకు పరంధామమునుండి వచ్చానని తండ్రి భావిస్తారు. తండ్రి జ్ఞానసాగరులు. సృష్టి ఆదిమధ్యాంతాల రహస్యాన్ని అర్థం చేయిస్తారు. ఈ శిక్షణ మొదలైనవి ఇప్పుడు మీకు మాత్రమే బేహద్ తండ్రి ద్వారా లభిస్తున్నాయి. వారే సృష్టి రచయిత, పతిత సృష్టిని పావనంగా చేసేవారు. ఓ పతితపావనా! రండి అని వారినే పిలుస్తారు కనుక మొట్టమొదట వారి పరిచయమునే ఇవ్వాలి. ఆ పరమపిత పరమాత్మతో మీకున్న సంబంధము ఏమిటి? వారు సత్యమైనవారు. నరుని నుండి నారాయణునిగా అయ్యేందుకు సత్య జ్ఞానమునిస్తారు. తండ్రే సత్యమని, వారే సత్య ఖండమును తయారు చేస్తారని పిల్లలకు తెలుసు. పిల్లలు నరుని నుండి నారాయణునిగా అయ్యేందుకు ఇక్కడకు వస్తారు. బ్యారిస్టరు వద్దకు వెళ్ళేవారు మేము బ్యారిస్టరుగా అయ్యేందుకు వచ్చామని భావిస్తారు. మమ్ములను భగవంతుడు చదివిస్తున్నారని మీకు నిశ్చయముంది.



కొందరు నిశ్చయము చేసుకొని కూడా సంశయబుద్ధి గలవారిగా అయిపోతారు. అప్పుడు నీవు భగవంతుడే చదివిస్తున్నాడని అనేవాడివి కదా. మరి భగవంతుని వదిలి ఎందుకు వచ్చావు? అని మనుష్యులు వారిని ప్రశ్నిస్తారు. సంశయము వచ్చినప్పుడే వదిలి పారిపోతారు. ఏదో ఒక వికర్మ చేస్తూ ఉంటారు. భగవానువాచ - కామము మహాశత్రువు, దాని పై విజయము పొందితేనే మీరు జగత్‌జీతులుగా అవుతారు. ఎవరైతే పావనంగా అవుతారో, వారే పావన ప్రపంచములోకి వెళ్తారు. ఇది రాజయోగము. మీరు వెళ్ళి అక్కడ

రాజ్యము చేస్తారు. మిగిలిన ఆత్మలంతా తమ-తమ లెక్కాచారాలను ముగించుకొని ఇంటికి వాపసు వెళ్ళిపోతారు. ఇది వినాశన సమయము. సత్యయుగ స్థాపన తప్పకుండా జరుగుతుందని మీ బుద్ధి చెప్తుంది. పావన ప్రపంచాన్ని సత్యయుగమని అంటారు. మిగిలిన వారంతా ముక్తిధామానికి వెళ్ళిపోతారు. వారు మళ్ళీ తమ పాత్రను పునరావృతము చేయాలి. పావనంగా అయి పావన ప్రపంచానికి అధికారులుగా అయ్యేందుకు మీరు కూడా మీ పురుషార్థము చేస్తూ ఉంటారు. అందరూ తమను తాము అధికారులుగా భావిస్తారు కదా. ప్రజలు కూడా యజమానులే. ఇప్పుడు ప్రజలు కూడా మా భారతదేశము అని అంటారు కదా. గొప్ప - గొప్ప మనుష్యులు, సన్యాసులు మొదలైనవారు కూడా మా భారతదేశము అని అంటారు. ఈ సమయంలో భారతదేశములోఅందరూనరకవాసులుగా ఉన్నారని మీరు భావిస్తారు. ఇప్పుడు మనము స్వర్గవాసులుగా అయ్యేందుకు రాజయోగాన్ని నేర్చుకుంటున్నాము. అందరూ స్వర్గవాసులుగా అవ్వలేరు. ఈ జ్ఞానము ఇప్పుడే తెలిసింది. వారంతా శాస్త్రాలను వినిపిస్తారు. వారిది శాస్త్రాల అథారిటీ. తండ్రి చెప్తున్నారు - భక్తిమార్గములోని వేద శాస్త్రాలు మొదలైనవన్నీ చదవడం వలన మెట్లు దిగుతూనేవచ్చారు. ఇదంతా భక్తి మార్గము. తండ్రి చెప్తున్నారు - భక్తిమార్గము పూర్తి అయినప్పుడు నేను వస్తాను. నేనే వచ్చి భక్తులందరికి భక్తి ఫలమును ఇవ్వవలసి ఉంటుంది. భక్తులదే మెజారిటీ. ఓ గాడ్‌ఫాదర్ అని అందరూ పిలుస్తూ ఉంటారు. భక్తుల నోటి నుండి ఓ భగవంతుడా, ఓ గాడ్‌ఫాదర్! అని తప్పకుండా వెలువడ్తుంది. ఇప్పుడు భక్తికి, జ్ఞానానికి వ్యత్యాసముంది. మీ నోటి నుండి ఎప్పుడూ ఓ ఈశ్వరా, ఓ గాడ్‌ఫాదర్! అనే శబ్దాలు వెలువడవు. మనుష్యులకు ఇలా పిలవడం అర్ధకల్పము నుండి అలవాటైపోయింది. వారు మన తండ్రి అని మీకు తెలుసు. మీరు హే బాబా! అని పిలిచే అవసరము లేదు. తండ్రి నుండి మీరు వారసత్వము తీసుకోవాలి. మొట్టమొదట మేము తండ్రి నుండి ఆస్తి తీసుకుంటామనే నిశ్చయం మీకు ఉంటుంది. తండ్రి పిల్లలను ఆస్తి తీసుకునేందుకు అధికారులుగా తయారుచేస్తారు. వీరు సత్యమైన తండ్రి కదా. వీరు నా పిల్లలని, వీరికి నేను జ్ఞానామృతమును త్రాగించి, జ్ఞానచితి పై కూర్చోబెట్టి, గాఢమైన నిద్ర నుండి మేల్కొల్పి స్వర్గములోకి తీసుకెళ్తానని తండ్రికి తెలుసు. ఆత్మలుఅక్కడ శాంతిధామము, సుఖధామములో ఉండేవని బాబా అర్థం చేయించారు. సుఖధామాన్ని నిర్వికారి ప్రపంచమని అంటారు. దేవతలు సంపూర్ణ నిర్వికారులు కదా. శాంతిధామము మన మధురమైన ఇల్లు. అది మన ఇల్లు అని, పాత్రధారులైన మనమంతా ఆ శాంతిధామము నుండి పాత్ర చేసేందుకు వస్తామని మీరు తెలుసుకున్నారు. ఆత్మలమైన మనము ఇక్కడి నివాసులము కాదు, ఆ ప్రపంచములోని పాత్రధారులు ఇక్కడ నివసించేవారే. కేవలం ఇంటి నుండి వచ్చి డ్రస్సు మార్చుకొని పాత్రను అభినయిస్తారు. మన ఇల్లు శాంతిధామమని,

అక్కడకు మనము వాపస్ వెళ్తున్నామని మీకు తెలుసు. ఎప్పుడైతే పాత్రధారులందరు స్టేజి పైకి వచ్చేస్తారో అప్పుడు మళ్లీ తండ్రి వచ్చి అందరినీ వాపస్ తీసుకెళ్తారు. అందుకే వారిని ముక్తిదాత, మార్గదర్శకులని అంటారు. దుఃఖహర్త - సుఖకర్త అయినందున తీసుకెళ్తారు. ఇంతమంది మనుష్యులు ఎక్కడకు వెళ్తారో ఆలోచించండి. పతితపావనుని ఎందుకు పిలుస్తారు? తమ మృత్యువు కొరకు పిలుస్తారు. వారికీ దుఃఖ ప్రపంచములో ఉండాలని అనిపించదు. అందుకే తండ్రి చెప్తున్నారు - ఇంటికి పదండి. వీరంతా ముక్తిని మాత్రమే ఇష్టపడ్తారు. భారతదేశపు ప్రాచీన యోగము కూడా ఎంత ప్రసిద్ధమైనది! ప్రాచీన



రాజయోగాన్ని నేర్పించేందుకు విదేశాలకు కూడా వెళ్తారు. వాస్తవానికి హఠయోగులకు రాజయోగము గురించే తెలియదు. వారి యోగమే తప్పు. కావున మీరు వెళ్లి సత్యమైన రాజయోగాన్ని నేర్పించాలి. మనుష్యులు సన్యాసుల కాషాయ వస్త్రాలను చూసి వారిని చాలా గౌరవిస్తారు. బౌద్ధ ధర్మములో కూడా కాషాయ వస్త్రాలు ధరించినందున సన్యాసులను చాలా గౌరవిస్తారు. సన్యాసులుగా తర్వాత తయారవుతారు. బౌద్ధ ధర్మములో కూడా ప్రారంభములో సన్యాసులుండేవారు కాదు. ఎప్పుడైతే పాపము పెరుగుతుందో, అప్పుడు బౌద్ధ ధర్మములో సన్యాస ధర్మము ప్రారంభమౌతుంది. ప్రారంభములో అయితే ఆ ఆత్మలు పై నుండి వస్తాయి. వారి జన సంఖ్య అంతా వస్తుంది. ప్రారంభములోనేసన్యాసము నేర్పించి ఏం చేస్తారు? సన్యసించడం తర్వాత జరుగుతుంది. ఇది కూడా ఇక్కడి నుండే కాపీ చేస్తారు. క్రైస్తవులలో కూడా చాలామంది సన్యాసులను గౌరవిస్తారు. కాషాయ వస్త్రాల డ్రస్సు హఠయోగులది. మీరు ఇల్లు-వాకిళ్లు వదలవలసిన అవసరము లేదు. శ్వేత వస్త్రాల బంధనము కూడా లేదు. కాని శ్వేత వస్త్రాలు బాగుంటాయి. మీరు భట్టీలో ఉన్నప్పుడు మీ డ్రస్సు కూడా ఇదే అయిపోయింది. ఈ రోజుల్లో శ్వేత వస్త్రాలను చాలామంది ఇష్టపడ్తారు.

మనుష్యులు మరణించినప్పుడు కూడా శ్వేత వస్త్రాలనే కప్పుతారు. మీరు కూడా ఇప్పుడు మరజీవ స్వరూపులుగా అయినందున మీకు తెల్ల డ్రెస్సు బాగుంటుంది.

మొట్టమొదట ఎవరికైనా తండ్రి పరిచయమును ఇవ్వాలి. ఇద్దరు తండ్రులున్నారు, ఈ విషయాలు అర్థము చేసుకునేందుకు సమయం పడ్తుంది. ప్రదర్శినీలో ఇంత వివరంగా అర్థము చేయించలేరు. సత్యయుగంలో ఒకే తండ్రి ఉంటారు. ఈ సమయంలో మీకు ముగ్గురు తండ్రులు లభిస్తారు ఎందుకంటే భగవంతుడు ప్రజాపిత బ్రహ్మ తనువులో వస్తారు, అందరికీ తండ్రి వారే. లౌకిక తండ్రి కూడా ఉన్నారు. ఇప్పుడు ముగ్గురుతండ్రులలో శ్రేష్ఠమైన ఆస్తి ఎవరిది? నిరాకార తండ్రి ఆస్తినెలా ఇస్తారు? వారు బ్రహ్మద్వారాఆస్తినిస్తారు. ఈ చిత్రము పై మీరు చాలా బాగా అర్థము చేయించవచ్చు. శివబాబా నిరాకారులు, ఈ ప్రజాపిత బ్రహ్మ ఆదిదేవుడు, గ్రేట్ గ్రేట్ గ్రాండ్ ఫాదర్. శివుడైన నన్ను మీరు గ్రేట్ గ్రేట్ గ్రాండ్ ఫాదర్ అని అనరు. నేను అందరి తండ్రిని. ఇతను ప్రజాపిత బ్రహ్మ. మీరందరు సోదరీ - సోదరులు. భలే స్త్రీ - పురుషులైనా(భార్యా-భర్తలైనా) మనము పరస్పరములో సోదరీ-సోదరులమని బుద్ధిలో ఉంటుంది. తండ్రి ద్వారా వారసత్వము తీసుకుంటారు. సోదరీ - సోదరులు పరస్పరములోవికారి దృష్టిని కలిగి ఉండరు(నేరపూరిత దాడి చేయరు). ఒకవేళ పరస్పరంలో వికారి దృష్టి లాగుతూ ఉంటే మళ్ళీ క్రింద పడిపోతారు. తండ్రిని మర్చిపోతారు. తండ్రి చెప్తారు - మీరు నా పిల్లలై మళ్ళీ ముఖము నల్లగా చేసుకుంటారా? బేహద్ తండ్రి కూర్చుని పిల్లలకు అర్థం చేయిస్తున్నారు. మీకు ఈ నషా ఎక్కి ఉంది. గృహస్థ వ్యవహారములోనే ఉండాలని కూడా తెలుసు. లౌకిక బంధు-మిత్రులతో కూడా బాగుండాలి. సంబంధాన్ని నిభాయించాలి. లౌకిక తండ్రిని మీరు తండ్రి అనే సంబోధిస్తారు కదా. వారిని మీరు సోదరుడని అనలేరు. సాధారణ రీతిలో తండ్రిని తండ్రి అనే అంటారు. బుద్ధిలో వీరు మన లౌకిక తండ్రి అని ఉంటుంది. జ్ఞానముంది కదా. ఈ జ్ఞానము చాలా విచిత్రమైనది. ఈ రోజుల్లో పేరుతో కూడా పిలుస్తారు కాని ఎవరైనా సందర్శకులు మొదలైనవారు బయటివారు వచ్చినప్పుడు వారి ముందు తండ్రిని అన్నయ్య అని పిలిస్తే, వీరి తల చెడిపోయిందని అనుకుంటారు. ఇందులో చాలా యుక్తి కావాలి. మీది గుప్త జ్ఞానము, గుప్త సంబంధము. ఇందులో చాలా యుక్తితో నడుచుకోవాలి. కాని పరస్పరంలో గౌరవం ఇవ్వడం చాలా మంచిది. లౌకికం వారితో కూడా సంబంధాన్ని నిభాయించాలి. బుద్ధి పైకి వెళ్ళిపోవాలి. మనము బాబా నుండి వారసత్వము తీసుకుంటున్నాము. పోతే చిన్నాన్నను చిన్నాన్న అని, తండ్రిని తండ్రి అనే పిలవాలి. ఎవరు బి.కెలై ఉండరో వారు తాము పరస్పరంలో సోదరీ-సోదరులమని భావించరు. ఎవరు బ్రహ్మకుమార - కుమారీలై ఉంటారో వారే ఈ విషయాలను అర్థము చేసుకోగలరు. వెలుపలివారు ఈ విషయాలను వినగానే ఆశ్చర్యపడ్తారు. వీటిని అర్థము చేసుకునేందుకు

చాలా మంచి బుద్ధి ఉండాలి. తండ్రి పిల్లలైన మీ బుద్ధిని చాలా విశాలంగా తయారు చేస్తారు. మొదట మీరు హద్దు బుద్ధి కలిగినవారుగా ఉండేవారు. ఇప్పుడు బుద్ధి బేహద్‌లోకి వెళ్లిపోతుంది. వారు మన బేహద్ తండ్రి. వీరంతా మన సోదరీ-సోదరులు. కాని సంబంధ వ్యవహారములో కోడలైతే కోడలుగానే, అత్తను అత్త అనే అంటారు గాని, అక్కయ్యా అని ఎక్కడైనా సంబోధిస్తారా? వచ్చేదేమో ఇద్దరూ క్లాసుకు వస్తారు. ఇంటిలో ఉంటూ కూడా చాలా యుక్తితో నడుచుకోవాలి. లోకులను కూడా చూడాలి కదా. లేకుంటే వీరు పతిని అన్నయ్యగా, కోడలును అక్కయ్యగా పిలుస్తున్నారు, అక్కడకు పోయి నేర్చుకునేదేమిటి అని ఆశ్చర్యపడ్తారు..... ఈ జ్ఞాన విషయాలు మీకు అర్థం

వినాశమైపోతాయి. యుద్ధాలు మొదలైన వాటి మాటే లేదు. తండ్రి చెప్తున్నారు - మీరు తమోప్రధానులైపోయారు, ఇప్పుడు మళ్ళీ సతోప్రధానంగా అవ్వాలి. భారతదేశపు ప్రాచీన రాజయోగము ప్రసిద్ధమైనది. తండ్రి చెప్తున్నారు - నాతో బుద్ధిని జోడిస్తే మీ పాపాలు భస్మమైపోతాయి. తండ్రి పతిత పావనుడు కనుక వారితో బుద్ధి యోగాన్ని జోడిస్తే మీరు పతితుల నుండి పావనంగా అయిపోతారు. ఇప్పుడు మీరు వాస్తవంగా వారితో యోగాన్ని జోడిస్తూ ఉన్నారు. ఇందులో యుద్ధము మాటే లేదు. ఎవరు బాగా చదువుకొని బాబాతో యోగము జోడిస్తారో, వారే తండ్రి ద్వారా వారసత్వాన్ని పొందుతారు. మంచిది.

మధురాతి మధురమైన అపురూపమైన పిల్లలకు మాత - పిత, బాప్‌దాదాల ప్రియస్మృతులు మరియు గుడ్‌మార్నింగ్ ఆత్మిక పిల్లలకు ఆత్మిక తండ్రి నమస్తే.

ధారణ కొరకు ముఖ్య సారము:

1. సోదర దృష్టిని అభ్యాసము చేస్తూ లౌకిక బంధనాలతో తోడు నిభాయించాలి. చాలా యుక్తితో నడవాలి. వికారి దృష్టి కొద్దిగా కూడా ఉండరాదు. వినాశ సమయంలో సంపూర్ణ పావనంగా అవ్వాలి.
2. తండ్రి ద్వారా సంపూర్ణ వారసత్వాన్ని పొందేందుకు బాగా చదువుకొని పతితపావనుడైన తండ్రితో యోగము జోడించి పావనంగా అవ్వాలి.

వరదానము :- " బలహీనతలకు ఫుల్‌స్టాప్ పెట్టి సంపన్న స్వరూపాన్ని ప్రత్యక్షం (ప్రఖ్యాతము) చేసే సాక్షాత్కార మూర్త్ భవ "

విశ్వము, కల్పక్రితపు మీ సంపన్న స్వరూపాన్ని,పూజ్య స్వరూపాన్ని స్మరణ చేస్తూ ఉంది. అందువలన ఇప్పుడు మీ సంపన్న స్వరూపాన్ని ప్రాక్టికల్‌గా ప్రత్యక్షము చేయండి. జరిగిపోయిన బలహీనతలకు ఫుల్‌స్టాప్ పెట్టండి. దృఢ సంకల్పము ద్వారా పాత సంస్కార-స్వభావాన్ని సమాప్తం చేయండి. ఇతరుల బలహీనతలను నకలు చేయకండి. అవగుణాలను ధారణ చేసే బుద్ధిని నాశనం చేయండి. దివ్య గుణాలను ధారణ చేసే సతోప్రధాన బుద్ధిని ధారణ చేయండి. అప్పుడు సాక్షాత్కార మూర్తులుగా అవుతారు.

స్లోగన్ :- " మీ అనాది, ఆది గుణాల స్మృతిలో ఉండి వాటిని స్వరూపములోకి తీసుకు రండి "

-: ఓంశాంతి :-

**జనవరి నెలలో విశేష తపస్య కోసం పాయింట్లు**

**5. ఎల్లప్పుడూ ఫలితం యొక్క కోరిక నుండి ముక్తులుగా, కోరిక అంటే ఏమిటో తెలియని వానిగా ఉండటం:**

బ్రహ్మ బాబా ఏ కర్మకూ ప్రతిఫలాన్ని ఆశించలేదు. ప్రతి మాట మరియు కర్మలో ఎల్లప్పుడూ తండ్రి స్మృతి ఉండటం కారణంగా , ఫలితం పై కోరిక సంకల్పమాత్రంగా కూడా ఉండేది కాదు, నిష్కామ వృత్తితో అందరి పాలన చేసారు, పురుషార్థం యొక్క ప్రారబ్ధం గురించి నాలెడ్జ్ ఉండి కూడా దానిపై అటాచ్ మెంట్ ఉంచుకోలేదు. అలాగే, పిల్లలైన మీరు కూడా పేరు-ప్రతిష్ట-గుర్తింపు యొక్క కోరికకు అతీతంగా, కోరిక అంటే ఏమిటో తెలియని స్థితిలో ఉండి సేవ చేయండి. ఈ విధి ద్వారానే అందరి పాలనా చేయండి అప్పుడు దీపం పురుగులవలే బలిహారం అవుతారు